


# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




ఐపీఎల్ మెగా వేలంలో

## పంత్‌కు రికార్డు ధర రూ.27 కోట్లు

14

శ్రేయాస్‌కు రూ.26.75 కోట్లు



# సుప్పిని జగన్ సుద్దపూస కబుర్లు!



Lokesh Nara @naralokesh · 3m

1. చిన్న పిల్లల చిక్కీ డబ్బులు సైతం ఎగ్గొట్టిన సుప్పుని తాను సుద్ధపూసని అనడం విచిత్రంగా ఉంది @ysjagan గారు! గుడ్లు, చిక్కీలు మొదలుకొని ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిల వరకూ మీరు నా నెత్తిన పెట్టి పోయిన బకాయిలు అక్షరాలా రూ. 6,500 కోట్లు. ఫీజు మొత్తం కడతానని చేతులెత్తేసిన చెత్త పాలన Show more

YS Jagan Mohan Reddy @ysj... · 3h

1.@ncbn గారి కూటమి ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతోంది. మూడు త్రైమాసికాలుగా ఫీజు రీయింబర్స్‌మెంట్ డబ్బులను పిల్లల చదువులకు చెల్లించకపోవడంతో చదువులు మానుకోవాల్సిన పరిస్థితులు వచ్చాయి. చంద్రబా...

## బకాయిలు పెట్టి, ఇప్పుడు నీతులా.. జగన్ విమర్శలను ఘాటుగా తిప్పికొట్టిన మంత్రి లోకేష్

- చిన్న పిల్లల చిక్కీల డబ్బులు సైతం మింగేసిన ఘనుడు
- విద్యార్థులకు రూ.6,500 కోట్లు బకాయిలు పెట్టి వెళ్లిపోయారు
- ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలతో సర్టిఫికెట్లు రాక లక్షలాది విద్యార్థులు ఇబ్బందిపడ్డారు
- కూటమి ప్రభుత్వం వచ్చాక సమస్య పరిష్కరించాం
- ఇకపై నేరుగా కాలేజీలకే ఫీజు రీయింబర్స్‌మెంట్ సొమ్ము చెల్లించేలా నిర్ణయం తీసుకున్నాం
- అర్ధరాత్రి ఆత్మలతో మాట్లాడి ఉదయం తీసుకున్న నిర్ణయాలతో విద్యావ్యవస్థను భ్రష్టు పట్టించారు
- ప్రణాళికాబద్ధంగా ఒక్కొక్క తప్పును సరిచేస్తున్నాం
- ఎన్ని కువిమర్శలు చేసినా విద్యారంగ సంస్కరణల్లో మా అడుగు ముందుకే

2

## నిరుద్యోగులకు వరంలా మెగా జాబ్‌మేళా

మంత్రి లోకేష్ ఆదేశాలతో మంగళగిరిలో నిర్వహణ

- 60 కంపెనీల ప్రతినిధులు రాక
- రాష్ట్ర వ్యాప్తంగా 11,500 వేలకు పైగా యువతీ, యువకుల హాజరు
- 3,604 వేల మంది ఉద్యోగాలకు ఎంపిక
- రూ.15వేల నుంచి రూ.60వేల వరకూ జీతం
- ఎంపికైన వారికి నియామక పత్రాలు అందజేసిన కూటమి నేతలు
- జాబ్ మేళాను విజయవంతం చేసిన నిర్వాహకులకు మెమెంటోలు అందజేత
- మంత్రి నారా లోకేష్‌కు ధన్యవాదాలు తెలిపిన యువత




వివరాలు 4లో..

ఎన్టీఆర్ సినీరంగ ప్రవేశం..

## స్వర్ణశకానికి నాంది

- తెలుగు సినీ ప్రేక్షకులకు ఇది చిరస్మరణీయం దినం
- ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవం సందర్భంగా భువనేశ్వరి శుభాకాంక్షలు



2

## పోలవరం జాప్యానికి బాధ్యులెవరు?..

- కడప స్టీల్‌ప్లాంట్ ఎందుకు ఆలస్యమవుతోంది
- విభజన చట్టం మేరకు రావాల్సిన సంస్థలు, నిధుల మాటేమిటి
- సోషల్ మీడియా సైకోల కట్టడికి కఠిన చట్టాలు
- పార్లమెంట్‌లో చర్చించాలని అఖిలపక్ష సమావేశంలో కోరాం
- మీడియాతో టీడీపీపీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు

5

## అమరావతిలో భక్త కనకదాస విగ్రహం

- తిరుపతిలో కనకదాస పీఠం ఏర్పాటుకు కృషి
- గుంతకల్లులో కనకదాస కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమంలో మంత్రి సవిత

వివరాలు 5లో..

## అధైర్య పడొద్దు.. అండగా ఉంటాం

- రోడ్డు ప్రమాద మృతుల కుటుంబాలకు మంత్రి కేశవ్ పరామర్శ
- రూ. 5లక్షల చొప్పున పరిహారం అందజేత

వివరాలు 5లో..

## పోలవరంలో రెండు దశల ప్రస్తావనే లేదు

- ఎత్తుపై పీపీఏ స్పష్టీకరణ
- ఫేజ్-1, 2 ప్రతిపాదనలు వైసీపీ ప్రభుత్వమే పంపింది
- దానినే కేంద్ర జలశక్తి కార్యదర్శి ఆమోదించారు

4



## జగన్‌ను అదానీ మూడుసార్లు ఎందుకు కలిశారు

- భేటీల్లో చర్చించిన రహస్యాలేమిటి
- రూ.1750 కోట్లు లంచంపై జగన్ స్పందించాలి
- నిజాయితీపరుడైతే మీడియా ముందుకొచ్చి మాట్లాడాలి
- టీడీపీ నేత ఆనం వెంకట రమణారెడ్డి డిమాండ్




6

# ముప్పైయేళ్ల చంద్రన్న స్మార్ట్ అండ్ హార్డ్‌వర్క్

# అభివృద్ధి.. సంక్షేమం.. సామాజిక న్యాయానికి పట్టం

సెప్టెంబరు 1, 1995న శ్రీ నారా చంద్రబాబు నాయుడుగారు ముఖ్యమంత్రిగా తొలుత బాధ్యతలు చేపట్టి సెప్టెంబరు 1, 2024 నాటికి 30వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంలో.. మహోజ్వల విజయాలు కొన్ని.

## విజనరీ లీడర్ మన చంద్రన్న




## దళిత బాంధవుడు మన చంద్రన్న

1. అంటరానితనం నిర్మూలనకు 2001లో జస్టిస్ పున్నయ్య కమిషన్
2. కమిషన్ 42 సిఫారసుల అమలుకు జీవో 18 విడుదల
3. జీవో 105 ద్వారా అంటరానితనం, అత్యాచారాల నిరోధం
4. జీవో 110 ద్వారా 22 మొబైల్, 23 స్పెషల్ కోర్టుల ఏర్పాటు
5. జీవో 117 ద్వారా అత్యాచార బాధితులకు నష్ట పరిహారం
6. ఎస్సీ రిజర్వేషన్లు 14% నుండి 15%కు పెంపు
7. ప్రమోషన్లలో రిజర్వేషన్ - భూమి కొనుగోలు పథకం
8. ఇన్నోవా కార్లు - దళిత వాడల్లో సిమెంటు రోడ్లు
9. గృహ నిర్మాణంలో 50% రిజర్వేషన్లు - అంబేద్కర్ విదేశీ విద్య
10. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ - పెద్ద సంఖ్యలో రెసిడెన్షియల్ స్కూళ్లు
11. సబ్‌ప్లాన్ నిధులు దారి మళ్ళించకుండా ఖర్చు చేయుట
12. దళితవాడల్లో సిమెంటు రోడ్లు
13. డప్పు కళాకారులకు, చెప్పులు కుట్టే వారికి పింఛన్లు
15. దళితుల్ని స్వంత కాళ్లపై నిలబెట్టే పథకాలు పెట్టారు చంద్రన్న...

**వీటన్నింటిని జగన్ రద్దు చేసి బిచ్చగాళ్లను చేసే పథకాలు పెట్టాడు**



# నిరుద్యోగులకు వరంలా మెగా జాబ్‌మేళా

## - మంత్రి లోకేష్ ఆదేశాలతో మంగళగిరిలో నిర్వహణ

- 60 కంపెనీల ప్రతినిధులు హాజరు
- రాష్ట్ర వ్యాప్తంగా 11,500 వేలకు పైగా యువతీ, యువకుల రాక
- 3,604 వేల మంది ఉద్యోగాలకు ఎంపిక
- రూ.15వేల నుంచి రూ.60వేల వరకూ జీతం
- ఎంపికైన వారికి నియామక పత్రాలు అందజేసిన కూటమి నేతలు
- జాబ్ మేళాను విజయవంతం చేసిన నిర్వాహకులకు మెమెంటోలు అందజేత
- మంత్రి లోకేష్ ధన్యవాదాలు తెలిపిన యువత




మంగళగిరి (చైతన్యరథం): రాష్ట్ర ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో మంగళగిరి పట్టణంలో నిర్వహించిన మెగా జాబ్‌మేళా నిరుద్యోగులకు వరంలా మారింది. జాబ్‌మేళాకు 11,500 మందికి పైగా హాజరవగా ప్రతిభ, అవగాహన సామర్థ్యం ఆధారంగా 3,604 మందికి ఉద్యోగాలు లభించాయి. నిరుద్యోగ యువతి, యువకుల కోసం ఐటీ, డేటా ఎంట్రీ, బీపీఓ, రిటైల్, ఈ కామర్స్, టూరిజం అండ్ హాస్పిటాలిటీ, హోటల్ మేనేజ్‌మెంట్, ఆటోమోటివ్, వైద్య ఫార్మసీ, ఎలక్ట్రికల్, బ్యాంకింగ్, పేటీఎం, ఎయిర్ టెల్, రిలయన్స్, హీరో మోటార్స్, మాస్టర్ మైండ్స్, శ్రీరాం ఫైనాన్స్, ఇన్సూరెన్స్, మెడ్‌ప్లస్, ఇతర రంగాల్లో ఉద్యోగాల కల్పన కోసం వీటీజేఎం అండ్ ఐవిటీఆర్ డిగ్రీ కళాశాల ఆవరణలో ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు మెగా జాబ్ మేళా నిర్వహించారు. జాబ్ మేళాకు నియోజకవర్గం నుంచే కాకుండా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున యువతీ, యువకులు హాజరయ్యారు. ఏడో తరగతి నుంచి పదో తరగతి వరకు చదివిన వారు, ఇంటర్, డిప్లమా, బి ఫార్మసీ, ఎం ఫార్మసీ, ఎంపీహెచ్‌డబ్ల్యూ నర్సింగ్, హోటల్ మేనేజ్‌మెంట్, బీఈ, బీటెక్, ఎంటెక్, బీఏ, బీఎస్సీ, బీకామ్, ఎంబీఏ, ఎంసీఏ, ఎంఎస్సీ, పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్హత కలిగిన నిరుద్యోగ యువతీ, యువకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. 60 పైగా కంపెనీల్లో ఉద్యోగాలకు ఆయా కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఇంటర్వ్యూల ఆధారంగా కంపెనీల్లో రూ.15వేల మొదలుకొని రూ.60వేల వరకూ జీతం లభించే ఉద్యోగాలకు 3,604 మందిని ఎంపిక చేసి కూటమి నాయకుల చేతుల మీదుగా నియామక ఉత్తర్వులు అందజేశారు. అలాగే కంపెనీల ప్రతినిధులు, జాబ్ మేళాను విజయవంతం చేసిన నిర్వాహకులకు నేతలు మెమెంటోలు అందజేశారు. నియామక పత్రాలు పొందిన యువత.. మంత్రి నారా లోకేష్‌కు ధన్యవాదాలు తెలిపారు. ముందుగా జాబ్‌మేళాను టీడీపీ నాయకులు జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగా అన్ని సౌకర్యాలు కల్పించారు. మెడికల్ క్యాంప్ కూడా ఏర్పాటు చేశారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన యువతీయువకులతో మంగళగిరి పట్టణం సందడిగా మారింది.

ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ జాబ్ మేళా నిర్వాహణకు సహకారం అందించిన ధ్రువ్ కాన్సల్‌టెన్సీ సర్వీసెస్ వారిని, వీటీజేఎం అండ్ ఐవిటీఆర్ డిగ్రీ కళాశాల, సీకే హైస్కూల్ యాజమాన్యాలు, జాబ్ మేళాకు హాజరైన యువతీయువకులకు భోజన సదుపాయం కల్పించిన జంజనం నాగమల్లేశ్వరరావు, సహకరించిన ప్రభుత్వ అధికారులు, పోలీస్ సిబ్బందిని, వాలంటీర్లు, తెలుగుయువత నాయకులను అభినందించారు. ఎంపిక అయిన యువతీ, యువకులకు శుభాకాంక్షలు తెలిపారు. గతంలో ఎప్పుడు లేని విధంగా మంగళగిరిలో జాబ్ మేళా ద్వారా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించామన్నారు. వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకుంటే మెరుగైన అవకాశాలు పొందొచ్చని సూచించారు. రాష్ట్రంలోని నిరుద్యోగులకు 20 లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పించడమే మంత్రి నారా లోకేష్ లక్ష్యమని నాయకులు తెలిపారు. యువతను సన్మార్గంలో పయనింపజేసేందుకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు మంత్రి నారా లోకేష్ సహకారంతో మున్ముందు మరిన్ని జాబ్‌మేళాలు నిర్వహిస్తామన్నారు. మంగళగిరి నియోజకవర్గంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ యువతలో నైపుణ్యాలను పెంపొందించేందుకు మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ చొరవతోనే అనేక ప్రముఖ కంపెనీలు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నాయని చెప్పారు. గత ఐదేళ్లల్లో దశ, దిశ లేని పాలన వల్ల యువత జీవితాలు నాశనం అయ్యాయని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో ఎంటీఎంసీ కమిషనర్ షేక్ అలీమ్ బాషా, ఏపీ ఎంఎస్ఐడీసీ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ తోట పార్థసారథి, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

















# పోలవరంలో రెండు దశలు జగన్ ప్రభుత్వ పాపమే

## - ఎత్తుపై పీపీఏ స్పష్టీకరణ - ఫేజ్ -1, 2 ప్రతిపాదనలు వైసీపీ ప్రభుత్వమే పంపింది - దానినే కేంద్ర జలశక్తి కార్యదర్శి ఆమోదించారు

ఢిల్లీ: పోలవరం ప్రాజెక్టు ఎత్తుపై పోలవరం ప్రాజెక్టు అథారిటీ (పీపీఏ) స్పష్టత ఇచ్చింది. పోలవరం ప్రాజెక్టులో రెండు దశల ప్రస్తావనే లేదని తేల్చి చెప్పింది. ఆర్టీఐ కార్యకర్త ఇనుగంటి రవికుమార్ ఆర్టీఐ కింద 14 అంశాలపై అడిగిన సమాచారానికి పీపీఏ సమాధానం ఇచ్చింది.

ప్రాజెక్టుకు సంబంధించి ఎత్తు అంశంలో అసలు రెండు దశల ప్రస్తావనే లేదు. అయితే ఎత్తుకు సంబంధించి 2021లో వైసీపీ ప్రభుత్వం పంపిన ప్రతిపాదనను కేంద్రం ఆమోదించినట్లు వెల్లడించింది. నిధుల రియింబర్స్‌కు ప్రాజెక్టును రెండు దశలుగా విభజించాలని కేంద్రాన్ని అప్పటి వైసీపీ ప్రభుత్వం కోరింది. నిర్వాసితుల పునరావాసం కోసం రెండు దశలుగా విభజించి పనులు చేయాలని గత ప్రభుత్వం సిఫారసు చేసింది. 41.15 మీటర్ల ఎత్తు వరకు మొదటి దశ, 45.72 మీటర్లకు రెండో దశ అని అప్పటి ప్రభుత్వం ప్రతిపాదనలు పంపించింది. ఈ



సిఫారసుతోనే జలశక్తి కార్యదర్శి తొలి ఫేజ్ కింద నిధులు ఆమోదించారు. దీనివల్ల ప్రాజెక్టులో తొలి ఫేజ్ అనేది తెరపైకి వచ్చిందని పీపీఏ వివరణ ఇచ్చింది.

ప్రాజెక్ట్ గైడ్‌బండ్ కుంగుబాటుకు సంబంధించి.. మట్టి తీయడం వల్లే అది కుంగిపోయిందని పీపీఏ తెలిపింది. నిపుణుల ప్యానల్ సిఫారసు మేరకు కొత్త డయాఫ్రం వాల్ నిర్మించాలని పీపీఏ స్పష్టం చేసింది. ఈ నవంబర్ నుంచి వచ్చే ఏడాది జులై మధ్య దీన్ని పూర్తి చేయాలని నిర్ణయించినట్లు తెలిపింది. పోలవరం ప్రాజెక్టుకు వాటిల్లిన నష్టం అంచనాతో పాటు పరిష్కార మార్గాల కోసం నిపుణుల కమిటీని ఏర్పాటు చేసినట్లు పీపీఏ వివరించింది. కటాఫ్ వాల్, గైడ్‌బండ్, డిఫెక్ట్ లయబులిటీ కాలపరిమితి కింద ఉన్నాయని తెలిపింది. ఒప్పందం నిబంధనల మేరకు కాంట్రాక్టర్ ఖర్చుతో తిరిగి నిర్మించాలని పీపీఏ వెల్లడించింది.

# అధైర్య పడొద్దు.. అండగా ఉంటాం

- ప్రభుత్వం నుంచి సాధ్యమైనంత సాయం చేస్తాం
- రోడ్డు ప్రమాద మృతుల కుటుంబాలకు మంత్రి కేశవ్ పరామర్శ
- రూ. 5లక్షల చొప్పున పరిహారం అందజేత

అనంతపురం (చైతన్యరథం): అనంతపురం జిల్లా గార్లదిన్నె మండలం తలగాసిపల్లి సమీపంలో జాతీయ రహదారిపై బస్సు - ఆటో ఢీకొన్న ప్రమాద ఘటనలో మృతిచెందిన వారి కుటుంబ సభ్యులను ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ పరామర్శించి, ధైర్యం చెప్పారు. పుట్లూరు మండలం ఎల్లుట్ల గ్రామంలో ఆదివారం రాత్రి బాధిత కుటుంబాల ఇళ్ల వద్దకే వెళ్లి ఓదార్చి వారికి భరోసా కల్పించారు. ప్రమాదంలో మృతిచెందిన వారి కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి..ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు 5 లక్షల రూపాయల చొప్పున పరిహారాన్ని చెక్కుల రూపంలో అందజేశారు. బాధిత కుటుంబాలు అధైర్యపడొద్దని, ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ప్రభుత్వం నుంచి అవుట్ సోర్సింగ్ ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. మీకు జరిగిన నష్టాన్ని తీర్చలేము కానీ, ఏ కష్టమొచ్చినా ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, ఎస్పీ పి.జగదీష్, ఆర్డీఓ కేశవనాయుడు, డిఎస్పీ వెంకటేశ్వర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తహసీల్దార్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.











## పోలవరం జాప్యానికి బాధ్యులెవరు?..

- కడప స్టీల్‌ప్లాంట్ ఎందుకు ఆలస్యమవుతోంది
- విభజన చట్టం మేరకు రావాల్సిన సంస్థలు, నిధుల మాటేమిటి
- సోషల్ మీడియా సైకోల కట్టడికి కఠిన చట్టాలు
- పార్లమెంట్‌లో చర్చించాలని అఖిలపక్ష సమావేశంలో కోరాం
- మీడియాతో టీడీపీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు



ఢిల్లీ: ఏపీకి సంబంధించిన పలు అంశాలపై పార్లమెంట్లో చర్చ చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరామని టీడీపీ పార్లమెంటరీ పార్టీ నేత, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు తెలిపారు. సోమవారం నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఆదివారం ఢిల్లీలో నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో లావు పాల్గొన్నారు. పార్లమెంటరీ, మైనారిటీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశం రెండున్నర గంటలపాటు సాగింది. ఆంధ్రప్రదేశ్ తరపున పార్లమెంట్లో లేవనేత్తే అభివృద్ధి, సంక్షేమ అంశాలపై ఈ సమావేశంలో ఎంపీ లావు చర్చించారు.

అనంతరం మీడియాతో లావు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు పనులు మళ్లీ మొదటికి వచ్చాయి.. ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందనే విషయంపై సభలో చర్చించాలని కోరాం. ఆయిల్ రిఫైనరీ, కడప స్టీల్ ప్లాంట్‌తో పాటు విభజన చట్టం ప్రకారం రాష్ట్రంలో ఏర్పాటు చేయాల్సిన పెండింగ్ సంస్థలపై పార్లమెంట్‌లో ప్రస్తావించాలని కోరాం. విభజన హామీల మేరకు రాష్ట్రంలో కేంద్ర విద్యా సంస్థల అభివృద్ధిపై చర్చించాలని కోరాం. ఇటీవల విజయవాడకు వచ్చిన వరదతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నగరాల్లో వరదలు వచ్చినప్పుడు చేపట్టాల్సిన చర్యలు, దానికి సంబంధించిన నిధుల వినియోగంపై చర్చించాలి. గోదావరి-పెన్నా నదుల అనుసంధానంపై అడుగులు ముందుకు పడలేదు. ఇది పూర్తిచేస్తే సుమారు 10లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుంది. అందుకే నదుల అనుసంధానంపై చర్చించాలని విజ్ఞప్తి చేశాం. ఏపీలో జరిగే నదుల అనుసంధానం దేశానికే ఆదర్శం, స్ఫూర్తిదాయకం కావాలని చెప్పాం. ఆచార్య రంగా శతజయంతి ఉత్సవాల నేపథ్యంలో, కౌలు రైతుల సమస్యల పరిష్కారం కోసం చర్యలు చేపట్టాలని కోరాం. అలాగే, వలస కార్మికుల కష్టాలు, సమస్యలను కూడా సమగ్రంగా చర్చించాలని, సోషల్ మీడియాలో అసభ్య పోస్టులు పెట్టేవారిపై చర్యలు తీసుకోవాలని.. దీనికోసం కఠిన చట్టం తేవాలని సూచించాం. 'వక్ఫ్' చట్టంపై చర్చ పూర్తి కాలేదు. ఇంకా సంప్రదింపులు జరుగుతున్నాయని లావు తెలిపారు. ముస్లింల అభీష్టం మేరకు, బిల్లు రూపకల్పన జరగాలని కోరాం. ముస్లిం మైనారిటీల అభిప్రాయాలను గౌరవిస్తూ, వారికి ఇబ్బంది లేకుండా వక్ఫ్ చట్ట సవరణ చేయాలని జాయింట్ పార్లమెంటరీ కమిటీలోనే సూచించామని తెలిపారు. విదేశాలకు వలస వెళ్లే ఎంతోమంది అక్కడ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.. వారికోసం చట్టం తీసుకురావాలని కేంద్రం దృష్టికి తీసుకెళ్లామని ఎంపీ లావు తెలిపారు.

అదానీ వ్యవహారంలో ఏపీ ప్రస్తావన రావడం దురదృష్టకరమని లావు అన్నారు. ఏపికి ఓ బ్రాండ్ ఇమేజ్ ఉందని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రతిష్ఠ దెబ్బతినేలా ఇలాంటి సంఘటనలకు కారకులైన వారిని సమర్థించే విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హితవు పలికారు.

## అమరావతిలో భక్త కనకదాస విగ్రహం

- తిరుపతిలో కనకదాస పీఠం ఏర్పాటుకు కృషి
- టీడీపీతోనే కురబలకు రాజకీయ ప్రాధాన్యం
- గుంతకల్లులో కనకదాస కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమంలో మంత్రి సవిత





గుంతకల్లు (చైతన్యరథం): అమరావతిలో భక్త కనకదాస విగ్రహం ఏర్పాటు చేస్తామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యుఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఇటీవల ముఖ్యమంత్రి సీఎం చంద్రబాబునాయుడు కలిసి అమరావతిలో భక్త కనకదాస విగ్రహానికి స్థలం కేటాయించాలని కోరగా, అందుకు ముఖ్యమంత్రి అంగీకారం తెలిపారన్నారు. తిరుపతిలో కనకదాస పీఠం ఏర్పాటుకు పీఠాధిపతి నుంచి అనుమతి తీసుకుంటే, స్థలం మంజూరు చేస్తానని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారన్నారు. అనంతపురం జిల్లా గుంతకల్లు పట్టణంలో భక్త కనకదాసు కాంస్య విగ్రహాన్ని ఆదివారం మంత్రి సవిత ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సామాజిక తత్వవేత్తగా, స్వరకర్తగా భక్త కనకదాస.. తన కీర్తనలు, రచనలతో సమాజంలో అసమానతలపైనా, కుల వ్యవస్థపైనా ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారన్నారు. సామాజిక రుగ్మతల నిర్మూలనకు కనకదాస చేసిన సేవలు శ్లాఘనీయమన్నారు. అటువంటి మహనీయుని విగ్రహాన్ని ఏర్పాటు చేయడం, ఆ విగ్రహాన్ని తాను ఆవిష్కరించడం తన అదృష్టమన్నారు. కనకదాస వారసులవ్వడం కురబలు చేసుకున్న అదృష్టమన్నారు. మాట ఇస్తే మాట తప్పని నైజం కురబలదన్నారు. ఒకప్పుడు పాలకులుగా వెలిగిన కురబలు ఆర్థిక నిర్వహణలోనూ నిష్ణాతులన్నారు. అన్ని రంగాల్లోనూ తమదైన ముద్రవేస్తున్న కురబలు విద్యాపరంగానూ ఉన్నతంగా రాణించాలని పిలుపునిచ్చారు. కురబ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి పథకాల కింద రుణాలు మంజూరు చేస్తామన్నారు. వాటిని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆమె కోరారు.

### టీడీపీతోనే కురబలకు రాజకీయ ప్రాధాన్యం

టీడీపీ ఆవిర్భావం నుంచి కురబల రాజకీయ ఎదుగుదలకు ప్రాధాన్యమిస్తోందని మంత్రి సవిత తెలిపారు. గతంలో అన్న ఎన్టీఆర్, ఇప్పుడు సీఎం చంద్రబాబునాయుడు కురబలకు అండగా ఉంటూ వస్తున్నారన్నారు. గడిచిన ఎన్నికల్లో ఉమ్మడి అనంతపురం జిల్లాలో రెండు ఎంపీ టిక్కెట్లు, ఒక ఎమ్మెల్యే టిక్కెట్‌తో పాటు మంత్రి వర్గంలో కూడా స్థానం కల్పించారన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గుంతకల్లులో కురబలకు ప్రాధాన్యమివ్వాలని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్‌ను మంత్రి సవిత కోరారు.

అంతకుముందు కనకదాస విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని మంత్రి సవిత జ్యోతి ప్రజ్వలనచేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, కురబ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప, టీడీపీ జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్, సీపీఐ నాయకులు జగదీష్, రాష్ట్ర, జిల్లా కురుబ సంఘం నాయకులు, కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లేడుబండ రిజర్వాయర్ భూ సేకరణకు నిధులివ్వండి

- వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎక్కడికక్కడ ఆగిన పనులు
- రిజర్వాయర్ ఏర్పాటుతో తీరనున్న తాగు, సాగు, పారిశ్రామిక నీటి అవసరాలు
- పెద్ద ఎత్తున ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు
- జల వనరుల మంత్రి నిమ్మలకు మంత్రి సత్యకుమార్ లేఖ





అమరావతి (చైతన్యరథం): శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గం పరిధిలోని జిల్లేడుబండ రిజర్వాయర్ (జేబీఆర్) ప్రాజెక్టు భూ సేకరణ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తయ్యేలా చూడాలని జల వనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడిని వైద్య ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ కోరారు. ముదిగుబ్బ, బత్తలపల్లి, ధర్మవరం మండలాలకు తాగు, సాగునీటిని సరఫరా చేసే ఈ ప్రాజెక్టుకు సంబంధించి గతంలో నిలిచిపోయిన పనుల్ని తిరిగి ప్రారంభమయ్యేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. మొదటిదశ భూ సేకరణ పూర్తి చేసేందుకు రూ.93.59 కోట్ల పెండింగ్ నిధుల విడుదలకు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మేరకు, మంత్రి నిమ్మల రామానాయుడికి మంత్రి సత్యకుమార్ ఆదివారం లేఖ రాశారు. ధర్మవరం అసెంబ్లీ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్యేగా లేఖ రాస్తున్నట్లు వెల్లడించారు.

జిల్లేడుబండ రిజర్వాయర్ ప్రాజెక్ట్ కోసం అవసరమైన భూమి 3,378 ఎకరాలు కాగా, అందులో 2,790 ఎకరాల సేకరణ వివిధ దశల్లో ఉందని వివరించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో రిజర్వాయర్ భూ సేకరణ పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయన్నారు. ఆగిన పనులను పూర్తి చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని ఎన్నికల ప్రచారంలో అప్పటి ప్రతిపక్ష నేత చంద్రబాబు హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ప్రకారం, భూమి సేకరణ, ప్రాజెక్టు నిర్మాణాలు తిరిగి ప్రారంభమయ్యేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ధర్మవరం అసెంబ్లీ నియోజకవర్గం అత్యంత కరవు పీడిత ప్రాంతాల్లో ఒకటని గుర్తు చేసిన మంత్రి సత్యకుమార్ యాదవ్.. తాగు, సాగునీటి అవసరాలు తీరక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లేడుబండ రిజర్వాయర్ ఏర్పాటుతో తాగు, పారిశ్రామిక నీటి అవసరాలు మాత్రమే కాదని, ముదిగుబ్బ, బత్తలపల్లి, ధర్మవరం మండలాల్లోని 23 వేల ఎకరాల ఆయకట్టుకు కూడా నీరు అందుతుందని వివరించారు. జిల్లేడుబండ రిజర్వాయర్‌ను పూర్తి చేయడం ధర్మవరం నియోజకవర్గానికి చిరకాల స్వప్నమని వెల్లడించారు. ఇప్పటికిప్పుడు పనులు ప్రారంభించినా లక్ష్యాన్ని చేరుకోవడానికి కనీసం రెండేళ్లుపడుతుందని లేఖలో పేర్కొన్నారు.

జిల్లేడుబండ రిజర్వాయర్ ప్రాజెక్టు పూర్తయితే ఈ ప్రాంతంలో పెద్ద ఎత్తున ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి కల్పన జరుగుతుందని మంత్రి సత్య కుమార్ యాదవ్ వివరించారు. ఈ ప్రాంతంలో పారిశ్రామిక హబ్ ఏర్పాటుకు ఈ రిజర్వాయర్ ఎంత కీలకమో వివరించే కొన్ని ప్రధానాంశాల్ని తన లేఖలో ఆయన ఉదహరించారు. జేబీఆర్ ప్రాజెక్టు అనంతపురం-కదిరి-తిరుపతి-చెన్నై హైవేకి కేవలం 3 కిలోమీటర్ల దూరంలో మాత్రమే ఉంటుందని వెల్లడించారు. ధర్మవరం-రేణిగుంట సెక్షన్‌లో ఉన్న ముదిగుబ్బ రైల్వే స్టేషన్‌కు కేవలం 5 కిలోమీటర్ల దూరంలో ఉందని తెలిపారు. ఈ ప్రాజెక్టు విజయవాడ-బెంగళూరు గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే లోని ములకలవేముల ఇంటర్‌చేంజ్‌కు సమీపంలో ఉందని లేఖలో పేర్కొన్నారు. కదిరి-ముదిగుబ్బ-బత్తలపల్లి ప్రాంతాల మధ్య భారీ బంజరు భూములు అందుబాటులో ఉన్నాయని తెలిపిన మంత్రి సత్యకుమార్.. ఈ ప్రాంతానికి మెరుగైన అనుసంధానత ఉన్నందున పారిశ్రామిక హబ్ అభివృద్ధికి అత్యంత అనుకూలమైనదని తెలిపారు. ప్రతిపాదిత కడప-ముద్దనూరు-ముదిగుబ్బ-బెంగుళూరు రైల్వే లైన్ పనులు ప్రారంభమైతే ఈ ప్రాంతానికి మరింత అనుసంధానత అందుబాటులోకి రావడంతో పాటు బాగా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రాంతం అన్ని రకాల వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా ఉన్నందున, రిజర్వాయర్ నుంచి నీటిని సరఫరా చేస్తే ఉద్యాన పంటలు పెరిగే అవకాశాలున్నాయని తన లేఖలో మంత్రి సత్య కుమార్ పేర్కొన్నారు. ఇది ప్రజల ఆదాయ మార్గాల్ని, జీవన ప్రమాణాల్ని మెరుగుపరుస్తుందని లేఖలో రాశారు. రిజర్వాయర్‌లో నీటి నిల్వ వల్ల ఈ ప్రాంతంలో ఆక్వాకల్చర్‌కు కూడా ప్రయోజనం చేకూరుతుందని మంత్రి నిమ్మల రామానాయుడుకు రాసిన లేఖలో మంత్రి సత్య కుమార్ వివరించారు.

## సీఎం చంద్రబాబు మానవతా వాది

- కొనియాడిన మంత్రి డోలా
- సీఎంఆర్‌ఎఫ్‌తో పేదల ఆరోగ్యానికి భరోసా
- పలువురికి చెక్కులు పంపిణీ




ఒంగోలు (చైతన్యరథం): ఆపదలో ఉన్నవారికి తమ ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి చెప్పారు. తన నియోజకవర్గం ప్రకాశం జిల్లా కొండెపిలో వివిధ సమస్యలతో బాధపడుతున్న 30 మందికి రూ.36,76,482 విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి (సీ.ఎం.ఆర్.ఎఫ్) చెక్కులను ఆదివారం తూర్పునాయుడు పాలెంలోని తన స్వగృహంలో మంత్రి అందించారు. ఈ సందర్భంగా మంత్రి డోలా మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు మంచి మనసున్న గొప్ప మానవతావాది అన్నారు. 2014 - 19 మధ్య ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇదేవిధంగా ఆపదలో ఉన్నవారికి సి.ఎం.ఆర్.ఎఫ్ నుంచి ఆర్థిక సహాయం చేశారని గుర్తు చేశారు. ప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా ఉన్నప్పటికీ వైద్య ఖర్చుల కోసం ఆర్థికంగా కష్టాల్లో ఉన్న పేదలకు ముఖ్యమంత్రి గతంలో మాదిరిగానే మానవతా దృక్పథంతో అండగా నిలుస్తున్నారని చెప్పారు. ప్రజల ఆరోగ్యం పట్ల తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తున్నదని మంత్రి తెలిపారు. ఇలాంటి పేద కుటుంబాలన్నింటికీ పెద్ద మొత్తంలో హెల్త్ ఇన్సూరెన్స్ వర్తించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. పేదలందరికీ తమ ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు ఆయన వివరించారు. కాగా, అనారోగ్యంతో బాధపడుతున్న తమకు ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం వచ్చేలా కృషిచేసిన మంత్రికి, మంజూరు చేసిన ముఖ్యమంత్రికి లబ్ధిదారులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## విశాఖ రైల్వేజోన్.. కీలక ముందడుగు

- కార్యాలయ భవన నిర్మాణానికి రైల్వేశాఖ టెండర్లు
- డిసెంబర్ 27 గడువు, రెండేళ్లలో నిర్మాణం పూర్తిచేయాలి

విశాఖపట్నం (చైతన్యరథం): విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటులో కీలక ముందడుగు పడింది. విశాఖపట్నంలో జోనల్ కార్యాలయ నిర్మాణానికి రైల్వేశాఖ టెండర్లు పిలిచింది. 9 అంతస్తులు, రెండు సెల్లార్ పార్కింగ్ ఫ్లోర్లతో కలిపి మొత్తం 11 అంతస్తుల్లో భవన నిర్మాణం చేపట్టనున్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక 53 ఎకరాల భూమిని రైల్వేశాఖకు అప్పగించింది. దీంతో జోన్ కార్యాలయ నిర్మాణానికి టెండర్ల ప్రక్రియ ప్రారంభమైంది. రూ.149.16 కోట్ల అంచనా వ్యయంతో భవనం నిర్మించనున్నారు. డిసెంబర్ 27లోపు టెండర్లు దాఖలు చేయాలని రైల్వేశాఖ పేర్కొంది. టెండర్లు దక్కించుకున్న వారు రెండేళ్లలో పూర్తిచేయాలని నిర్దేశించింది.

## జగన్‌ను అదానీ మూడుసార్లు ఎందుకు కలిశారు

- భేటీల్లో చర్చించిన రహస్యాలేమిటి
- రూ.1750 కోట్లు లంచంపై జగన్ స్పందించాలి
- నిజాయితీపరుడైతే మీడియా ముందుకొచ్చి మాట్లాడాలి
- టీడీపీ నేత అనం వెంకట రమణారెడ్డి డిమాండ్



నెల్లూరు (చైతన్యరథం): అవినీతిలో మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర, జాతీయ స్థాయిలను దాటి అంతర్జాతీయ స్థాయికి ఎదిగిపోయారని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, రాష్ట్ర ఆక్వా కల్చర్ డెవలప్మెంట్ ఆథారిటీ చైర్మన్ ఆనం వెంకటరమణారెడ్డి ధ్వజమెత్తారు. నెల్లూరులో ఆదివారం మీడియాతో రమణారెడ్డి మాట్లాడుతూ అమెరికాలో నమోదైన కేసు విచారణకు పొన్నవోలు సుధాకర్ రెడ్డిని పంపి జగన్ నిజాయతీ నిరూపించుకోవాలని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. పారిశ్రామిక వేత్త గౌతమ్ అదానీని మూడు సార్లు కలసిన జగన్ రెడ్డి.. ఆ భేటీల్లో ఏం రహస్యాలు మాట్లాడుకున్నారో బయట పెట్టాలని డిమాండ్ చేశారు. సీఎం చంద్రబాబు కూడా పారిశ్రామిక వేత్తలను కలుస్తుంటారు. అయితే కలసిన ప్రతిసారీ చర్చల వివరాలను అధికారికంగా మీడియాకు తెలియజేస్తారు. పారిశ్రామికవేత్తలతో భేటీల సమయంలో సీఎం చంద్రబాబుతో అధికారులు కూడా ఉంటారు. జగన్ మాత్రం తానొక్కరే అదానీతో చర్చలు జరపటంలో ఆంతర్యమేమిటి. అదానీతో మూడో సమావేశం తరువాత సౌర విద్యుత్ కొనుగోళ్లకు సంబంధించిన ఫైళ్లు రేసు గుర్రం కంటే వేగంగా కదలటం వెనుక ఉన్న మతలబేమిటి. అదానీతో ఒప్పందం కుదుర్చుకుని రాష్ట్ర ప్రజల నెత్తి మీద వేల కోట్ల రూపాయల భారం మోపారు. ఓడిపోయిన తరువాత ప్రెస్ మీట్లు పెడుతున్న జగన్.. అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు మీడియా సమావేశాలు పెట్టలేదని రమణారెడ్డి నిలదీశారు.

### తప్పు చేయకుంటే స్పందించాలి

సెకితో కుదుర్చుకున్న సోలార్ విద్యుత్ కొనుగోలు ఒప్పందంలో రహస్యం బయట పెట్టాలి. జగన్మోహన్ రెడ్డి తప్పు చేయకపోతే అమెరికా దర్యాప్తు సంస్థ ఎఫ్.బి.ఐ చేసిన ఆరోపణలపై వెంటనే స్పందించాలి. జగన్మోహన్ రెడ్డి రూ.1750 కోట్లు లంచం తీసుకున్నాడని అమెరికా దర్యాప్తు సంస్థలు స్పష్టం చేసాయి. ఈ ఒప్పందంలో జగన్ అవినీతిపై టీడీపీ నాయకుడు పయ్యావుల కేశవ్ గతంలోనే కేంద్ర ఎలక్ట్రిసిటీ రెగ్యులేషన్ కమిషన్‌కి ఫిర్యాదు చేసి, హై కోర్టులో కేసు కూడా వేశారు. ఇంత వరకు భారతదేశ చరిత్రలో ముఖ్యమంత్రులపై ఇతర దేశంలో కేసులు నమోదయిన దాఖలాలు లేవు. జగన్మోహన్ రెడ్డి వల్ల దేశ పరువు పోతోంది. సోలార్ పవర్ ఇతర రాష్ట్రాల్లో గతంలో యూనిట్ 11, 14 రూపాయలకు కూడా కొన్నారు.. చంద్రబాబు 4 రూపాయలకు కొన్నారని సాక్షి పత్రికలో రాశారు. పత్రికల్లో వార్తలు ప్రచురించేముందు నిర్ధారించుకోవాలి. టెక్నాలజీ అభివృద్ధి అయ్యేకొద్దీ ధరలు తగ్గుతాయనే విషయం కూడా తెలియదా అని రమణారెడ్డి ప్రశ్నించారు.

### దేవుడే శిక్షించాడు

గ్రీన్ కో, అరవిందో, షిరిడీ సాయి లాంటి కంపెనీలతోనూ జగన్ రెడ్డి ఒప్పందాలు కుదుర్చుకున్నాడు. వాటిల్లో ఎంత లంచం తీసుకున్నాడో విచారణ జరగాలి. మాకున్న సమాచారం రూ.30 వేల కోట్ల మేర లంచాలు తీసుకున్నట్టు తెలుస్తోంది. జగన్మోహన్ రెడ్డి అవినీతితో పోలవరం లాంటి ప్రాజెక్టులు ఆగిపోయాయి. జగన్ రెడ్డి తిరుమల వేంకటేశ్వర స్వామికి ద్రోహం చేశాడని, అందుకే ఇక్కడయితే తప్పించుకుంటాడని ఏడుకొండల వాడు అమెరికాలో ఇరికించాడు. ఇక్కడ మాదిరిగా ఉండదు. అమెరికాలో విచారణ వేగంగా జరుగుతుంది. అపారమైన న్యాయపరిజ్ఞానం కలిగిన అప్పటి ఈఆర్‌సీ చైర్మన్ సీవీ నాగార్జున రెడ్డి.. రాష్ట్ర ప్రజలపై వేల కోట్ల రూపాయల భారంపడే ఒప్పందాన్ని ఎలా అంగీకరించారో చెప్పాలి. ఆయన బయటకు వచ్చి నిజం చెప్పాలి. అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన ట్రంప్ త్వరగా జగన్మోహన్ రెడ్డిని అరెస్ట్ చేసి అమెరికా జైల్లో పెట్టి ఆంధ్ర ప్రజలకు న్యాయం చేయాలి. ఒక్క ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్‌లో మాత్రమే కాదు మిగిలిన వాటిల్లో ఎంత అవినీతి ఉందో విచారణ జరిపించాలి. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో తప్పు లేకపోయినా చంద్రబాబును అరెస్ట్ చేసిన జగన్‌ను దేవుడే శిక్షించాడు. అవినీతి అభియోగాలు తేలేవరకు జగన్‌కు వైసీపీ అధ్యక్షుడిగా కొనసాగే హక్కుగానీ, ఎమ్మెల్యేగా అసెంబ్లీలో కొనసాగే హక్కు గానీ లేదు. జగన్‌పై ఇండియాలో ఉన్న కేసుల విచారణలో న్యాయస్థానాలు వేగం పెంచాలని రమణారెడ్డి విజ్ఞప్తి చేశారు.

జోన్-1
శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, అరకు
చైతన్యరథం

# జీసీసీ చైర్మన్ కిడారికి ఘన స్వాగతం



అరకు, (చైతన్యరథం) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రవణ్ కుమార్ పదవి చేపట్టిన తరువాత మొదటి సారి గిరిజన ప్రాంతం పాడేరు, అరకులో పర్యటనకు వచ్చారు. ఈ సందర్భంగా అరకు అసెంబ్లీ ఇంచార్జ్, విజయనగరం జోన్ -1 ఆర్టీసీ చైర్మన్ సీరియ్య దొన్ను దొరకు వనభాసింగ్ సర్పంచ్ వి లక్ష్మణ్, ముంచంగిపుట్టు మండల జనసేన అధ్యక్షులు ఆర్ శ్రావణ్ కుమార్, టీడీపీ అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షురాలు సన్యాసమ్మ, టీడీపీ సీనియర్ నాయకులు కె.పద్మనాభం .క్లస్టర్ ఇంచార్జ్ ఎం చిన్నిబాబు, జనసేన మండల ఉపాధ్యక్షుడు ఎం సూర్య నారాయణ, జనసేన కార్యకర్త కే.తెల్లన్న, బూత్ ఇంచార్జి కె సూర్య,నాయకులు వెంకట్, బొకే ఇచ్చిన ఆహ్వానం పలికారు.

# ఎమ్మెల్యే బగ్గు పరామర్శ



విజయనగరం, (చైతన్యరథం) : అనారోగ్యంతో బాధపడుతున్న మాజీ సర్పంచ్ ధర్మాన చిన్న మల్లేష్‌ను ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి పరామర్శించారు. అనంతరం ఇటీవల మరణించిన మద్దిలి సాయి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శిమ్మ చంద్రశేఖర్ గారు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఖైరి భాస్కరరావు గారు,సర్పంచ్ ఆర్ బి రామన్న గారు మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు విశాఖలో టీటీడీ కార్తీక దీపోత్సవం

తిరుపతి(చైతన్యరథం): తిరుమల తిరుపతి దేవస్థానాల పాలకమండలి, హిందూధర్మ పరిషత్ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం 5:00 నుండి రాత్రి 8:00 గంటల వరకు విశాఖపట్నంలోని ఎంవీపీ కాలనీలోని టీటీడీ కల్యాణ మండపంలో పవిత్ర కార్తీక దీపోత్సవం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. స్థానిక భక్తులంతా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీ వేంకటేశ్వరుని పంచలోహ విగ్రహాలకు పూజలు నిర్వహించి, సంప్రదాయ వైదిక ఆచారాలను అనుసరించి టీటీడీ అర్చకులు పూజలు నిర్వహిస్తారు. ఈ కార్తీక దీపోత్సవం వేడుకను ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేశారు. కార్తీక దీప కాంతిని అనుభవించడానికి భగవంతుని అనుగ్రహాన్ని పొందేందుకు భక్తులకు ఇది ఒక అపూర్వ అవకాశమని నిర్వాహకులు తెలిపారు. భక్తులందరూ పాల్గొని ఈ ఆధ్యాత్మిక వేడుకను ఘనంగా నిర్వహించవలసిందిగా టీటీడీ కోరుతోంది.

# మహిళలకు భారీ భద్రత:ఎస్పీ జిందాల్



విజయనగరం, (చైతన్యరథం) : కార్తీక మాసం వారాంతం సందర్భంగా జిల్లాలో విహార యాత్రలకు, పిక్నిక్ లకు ఎక్కువ మంది ప్రజలు వెళ్ళే అవకాశం ఉన్నందున, ఆయా ప్రాంతాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా భద్రత ఏర్పాట్లు చేపట్టడంతోపాటు, ముందస్తుగా నిఘా ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా వివిధ పిక్నిక్ కేంద్రాలు, విహార ప్రాంతాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశాల మేరకు సంబంధిత పోలీసు అధికారులు, సిబ్బంది ఆయా ప్రాంతాల వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయడంతోపాటు, మహిళల భద్రతకు నిఘా ఏర్పాటు చేసారు. యువత లైసెన్సులు లేకుండా వాహనాలను మితిమీరిన వేగంతో నడిపి, ప్రమాదాలకు గురవ్వడం లేదా ప్రమాదాలకు కారకులయ్యే అవకాశం ఉన్నందున ఆయా మార్గాల్లో వాహన తనిఖీలు చేపట్టారన్ని ఎస్పీ తెలిపారు. విహార యాత్రలు నిర్వహించే ప్రాంతాలు, పిక్నిక్ స్పాట్స్ వద్దకు వచ్చే మహిళలు, యువతులు ఈవ్ టీజింగుకు, వేధింపులకు గురి కాకుండా మహిళల భద్రతకు సంబంధిత అధికారులు భద్రత ఏర్పాట్లు చేపట్టడంతోపాటు, డే బీట్లు, బందోబస్తు, మహిళా బీట్లును ఏర్పాటు చేసి, ఎటువంటి అల్లర్లు చోటు చేసుకోకుండా చర్యలు చేపట్టారని తెలిపారు.పిక్నిక్ పేరుతో అసాంఘిక కార్యకలాపాల నిర్వహణకు తావులేకుండా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టి, పేకాట, జూదం, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం వంటి కార్యకలాపాలు జరగకుండా చర్యలు చేపట్టడంతోపాటు, నిర్వాహకులతో ముందుగా సమావేశమై, అసాంఘిక కార్యకలాపాలు, చట్ట విరుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని కోరడం, సత్ఫలితాలిచ్చింది. ఎక్కడైనా పేకాటలు నిర్వహిస్తే, వారిపై దాడులు నిర్వహించి, వారిని అరెస్టు చేయడం, బెట్టింగులకు వినియోగించిన నగదును సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. ఏర్పాట్లును విజయగరం డీఎస్పీ ఎం.శ్రీనివాసరావు, బొబ్బిలి డీఎస్పీ పి.శ్రీనివాసరావు, చీపురుపల్లి డిఎస్పీ ఎస్.రాఘవులు పర్యవేక్షించగా, సంబంధిత సిఐలు, ఎస్ఐలు భద్రత చర్యలు చేపట్టారు.

# రైతుల అంగీకారంతోనే ప్రాజెక్టుపై నిర్ణయం

## ◆జిల్లేడుబండ ప్రాజెక్టుపై మంత్రి సత్యకుమార్ స్పష్టీకరణ

ధర్మవరం (చైతన్యరథం): రైతులు అంగీకారంతోనే జిల్లేడుబండ ప్రాజెక్టుపై నిర్ణయం తీసుకుంటామని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ అన్నారు. మంత్రి సత్య కుమార్ , పుట్టపర్తి ఎమ్మెల్యే సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్, జనసేన నేత మధుసూదన్ రెడ్డితో కలిసి ఆయన ముదిగుబ్బ మండలం పొదరాళ్లపల్లి వద్ద ఉన్న జిల్లేడు బండ ప్రాజెక్టును ఆదివారం పరిశీలించారు. అనంతరం మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ, 14 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే పోలవరం ప్రాజెక్టు కూడా 2.6 కిలోమీటర్లు మాత్రమే ఉందని.. కానీ ఇక్కడ 23 వేల ఎకరాలకు సాగు సాగునీరు అందించేందుకు ఎనిమిది కిలోమీటర్ల మేర ప్రాజెక్టు నిర్మిస్తున్నారంటే ఆశ్చర్యం వేసిందన్నారు. ఎక్కడైనా ప్రాజెక్టులు వస్తే దాని వెనుక దశాబ్దాల పోరాటం ఉంటుందని.. కానీ ఇక్కడ రైతులు అడగకుండానే.. వారు ఒప్పుకోకుండా బలవంతంగా భూములు లాక్కొని ప్రాజెక్టులు నిర్మిస్తున్నారంటే దాని వెనుక ఉద్దేశం ఏంటో అర్థం అవుతోందన్నారు. 620 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న ఈ ప్రాజెక్టు వలన ప్రయోజనం ఎంత ఉందనేది కూడా ఒకసారి సమీక్షించాల్సిన అవసరం ఉందని సత్య కుమార్ అన్నారు. మొత్తం అన్ని అంశాలు పరిశీలించిన తర్వాత. రైతుల ఇష్ట ప్రకారం మాత్రమే ఇక్కడ ఏదైనా జరుగుతుందని... అలా కాకుండా ఒక్క ఇంచు కూడా ముందుకు వెళ్లదని సత్యకుమార్ హామీ ఇచ్చారు.





విజయనగరం పార్లమెంట్ సభ్యుడు కలిశెట్టి అప్పలనాయుడుకి పార్లమెంట్ శీతాకాల సమావేశాలలో చర్చించాల్సిన పలు అంశాలపై మాజీ కేంద్ర మంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజు దిశా నిర్దేశం చేసి పలు సలహాలు సూచనలు అందించారు.



విజయనగరం నియోజకవర్గ శాసనసభ్యురాలు పూసపాటి అధితి గజపతిరాజు జన్మదిన వేడుకలలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు



# ఎమ్మెల్యే విజయ్‌చంద్రకు బుడా చైర్మన్ తెంటు లక్ష్మునాయుడు ఆహ్వానం

పార్వతీపురం (చైతన్యరథం): బొబ్బిలి డెవలప్‌మెంట్ అథారిటీ (బుడా) చైర్మన్‌గా తాను ఈనెల 27వ తేదీన ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు, ఈ ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి హాజరుకావాలని పార్వతీపురం ఎమ్మెల్యే విజయచంద్రను తెంటు లక్ష్మునాయుడు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.



# అధైర్యపడకండి.. అండగా ఉంటాం

## ◆విద్యార్థి కుటుంబానికి మంత్రి సవిత భరోసా

పెనుకొండ (చైతన్యరథం): అధైర్యపడవద్దు.. మేము అండగా ఉంటామని స్కూలు బస్సు ఢీకొని మృతి చెందిన విద్యార్థి కుటుంబానికి రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవిత ధైర్యం చెప్పారు. స్కూలు బస్సు ఢీకొని మృతి చెందిన విద్యార్థి కుటుంబాన్ని ఆదివారం మంత్రి సవిత పరామర్శించారు. శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం పెనుకొండ మున్సిపాలిటీ పరిధిలోని ఇస్లాపురం గ్రామంలో నాగరాజు, రాధమ్మ దంపతుల కుమారుడు అఖిల్ (13) శాంతినికేతన్ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నాడు. ఉదయం పాఠశాలకు వెళుతుండగా జరిగిన ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలిసిందే. దీంతో మంత్రి సవిత విద్యార్థి కుటుంబ సభ్యులను పరామర్శించి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణకు అభినందనల వెల్లువ

రాజమహేంద్రవరం (చైతన్యరథం): రాజమండ్రి అర్బన్ డవలప్‌మెంట్ అథారిటీ రుడా చైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేసిన బొడ్డు వెంకటరమణ చౌదరిని రాజమహేంద్రవరంలో ఆదివారం పలువురు ప్రజాప్రతినిధులు కలిసి అభినందనలు తెలిపారు. రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బొడ్డు వెంకటరమణ చౌదరికి పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ చుండ్రు శ్రీవర ప్రకాష్, మల్లిపూడి గణేష్, తదితరులు పాల్గొన్నారు.

**బొడ్డు వెంకటరమణ చౌదరికి కొత్తపేట ఎమ్మెల్యే సత్యానందరావు శుభాకాంక్షలు**

రాజమండ్రి అర్బన్ డవలప్‌మెంట్ అథారిటీ (రుడా) చైర్మన్‌గా ఆదివారం బాధ్యతలు స్వీకరించిన బొడ్డు వెంకట చౌదరికి కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అభినందనలు తెలియజేశారు. అనంతరం ఘనంగా సత్కరించారు.



రాష్ట్ర ప్రభుత్వ అంచనాల కమిటీ చైర్మన్‌గా నియమితులైన మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావుని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జడ్పీ మాజీ చైర్మన్, పి గన్నవరం నియోజకవర్గం టీడీపీ కన్వీనర్ నామన రాంబాబు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నల్లమిల్లి వీరెడ్డి , నిమ్మకాయల శేషు,



మలికిపురం మండలం, బట్టేలంక గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షులు ముదునూరి శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో చేపట్టిన తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు చిటికెల రామ్మోహనరావు, అడబాల యుగంధర్, గుండుమేను సతీష్, కొప్పాడి శ్రీనివాస్ తదితరులు

## వనసమారాధనలో ఎమ్మెల్యే నల్లమిల్లి





డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పసలపూడిలో వేమన రెడ్డి సంక్షేమ సేవా సంఘం వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్తీక వన సమారాధన కార్యక్రమంలో పాల్గొని లక్కీడ్రా ద్వారా 2 గ్రాముల బంగారాన్ని నల్లమిల్లి శ్రీనివాసరెడ్డి రామలక్ష్మి దంపతులకు అందచేసిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, గోదావరి జిల్లాల జనసేన పార్టీ సమన్వయకర్త రావాడ నాగు



రాజమహేంద్రవరంలో చెరుకూరి వీర్రాజు సుబ్బలక్ష్మి కళ్యాణ మండపంలో బొడ్డు వెంకట రమణ చౌదరి రాజమహేంద్రవరం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలిపిన అనపర్తి శాసనసభ్యుడు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి



అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, మహాలక్ష్మి దంపతుల వివాహ వార్షికోత్సం సందర్భంగా ఏలూరు జిల్లా ద్వారకతిరుమల (చిన తిరుపతి)లో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఆదివారం స్వామి వారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.

# కాంగ్రెస్‌ను నమ్ముకుని నష్టపోయాం..

## ◆ఇండియా కూటమి పార్టీల్లో అంతర్మథనం



ముంబై: ఇటీవల జరిగిన అన్ని ఎన్నికల్లోనూ ఇండియా కూటమికి ఎదురుదెబ్బలే. కూటమిలో ప్రధాన జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ తమకు ఉపయోగపడక పోగా, దానిని నమ్ముకుని నిండా మునుగుతున్నామని కూటమిలోని పార్టీల్లో అంతర్మథనం ప్రారంభమైంది. 'కూటమిలో కాంగ్రెస్ ఒక పనికిమాలిన పార్టీ' అన్న భావాన్ని కొందరు నేతలు వ్యక్తం చేయడం గమనార్హం. మహా నౌకలాంటి కాంగ్రెస్ తమను ఒడ్డుకు చేరుస్తుందని నమ్మామని, అయితే దానికి భారీ చిల్లుపడిందని, ఒడ్డుకు చేర్చడం మాట దేవుడెరుగు నిండా ముంచుతున్నదని ఆ పార్టీలు ఇప్పుడు పునరాలోచనలో పడుతున్నాయి.

ముఖ్యంగా ఎన్నికల్లో గెలిచే సత్తా లేని రాహుల్ గాంధీ ట్రాక్ రికార్డును వారు ఇప్పుడు వేలెత్తి చూపుతున్నారు. మిగిలిన రాష్ట్రాల మాదిరిగా కాకుండా మహారాష్ట్రలో కాంగ్రెస్ దూకుడైన తీరుతో బలమైన వ్యవస్థగా ఉంది. అందుకే ఆ పార్టీ నేతలు ఈ ఎన్నికల్లో తమకు ఎక్కువ సీట్లు కావాలని పట్టుబట్టి మరీ సాధించుకున్నారు. ఎన్నికలైన తర్వాత మహావికాస్ అఘాడీ అధికారంలోకి వస్తుందని, తామే సీఎం పీఠం చేపడతామంటూ హడావిడి కూడా చేశారు. ఇది కూటమిలోని మిగిలిన పార్టీలకు చికాకు కూడా కలిగించింది.

ఇక ఎన్నికల ప్రచారంలో ఓటర్లకు సంబంధం లేని సమస్యలు లేవనెత్తుతూ బీజేపీ పక్షాలపై కాంగ్రెస్ చేస్తున్న విమర్శలపై కూటమిలోని ఉద్ధవ్ థాక్రే, శరద్ పవార్‌లు అభ్యంతరం చెప్పారు. ఉదాహరణకు వీరసావర్కర్‌పై కాంగ్రెస్ చేసిన విమర్శలు ఇద్దరు నేతల మనసులను గాయపరిచాయి. దీనిపై రాహుల్‌పై ఒత్తిడి తెచ్చి ఆ విమర్శలను ఆపించినా, అప్పటికే నష్టం జరిగిపోయింది. దానిని బీజేపీ అస్త్రంగా వినియోగించి ఎంవీఏను తీవ్రంగా దెబ్బతీసింది. అలాగే అదానీపై రాహుల్ నిత్యం విమర్శలు చేయడంపై కూడా శరద్‌పవార్ అభ్యంతరం చెప్పారు. స్థానిక సమస్యలను ప్రస్తావించకుండా సామాన్యులకు అర్థం కాని అంశాలపై విమర్శలు చేయవద్దని వారు వారించారు.

కాంగ్రెస్‌తో వెళ్తే ఎన్నికల్లో మునుగుడు ఖాయమని ఇప్పటికే ఆమ్ ఆద్మీ, తృణమూల్ కాంగ్రెస్ పార్టీలు నిశ్చయాభిప్రాయంతో ఉన్నాయని, అది గ్రహించక తాము దానితో వెళ్లి మునిగామని పలువురు ఎంవీఏ నేతలు పశ్చాత్తాపం వ్యక్తం చేస్తున్నారు. కాగా, త్వరలో జరిగే పార్లమెంట్ సమావేశాల్లో మణిపూర్, అదానీ, వక్ఫ్ బిల్లు లాంటి అంశాలపై పార్లమెంట్‌లో నిలదీయాలని ఇండియా కూటమి నిర్ణయించింది. అయితే అసెంబ్లీ ఫలితాల అనంతరం పరిస్థితుల్లో మార్పు వచ్చింది. ఈ సమావేశాల్లో ఇండియా కూటమి వెంట ఎంత మంది నేతలు వెళ్తారన్నది ప్రశ్నార్థకమేనని పలువురు పేర్కొంటున్నారు. మునుపటిలా కాంగ్రెస్‌కు అగ్రస్థానం ఉండకపోవచ్చునని భావిస్తున్నారు.

### సహకారం, సమన్వయం లేక ఓటమి: కాంగ్రెస్ నేత జీ పరమేశ్వర్ ఆరోపణ

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో మహా వికాస్ అఘాడి (ఎంవీఏ) ఘోర ఓటమిపై ఆ పార్టీలు నిందించుకుంటున్నాయి. ఇండియా కూటమిలోని మిత్రపక్షాలు ఒకరికొకరు సహకరించుకోలేదని కర్ణాటక హోం మంత్రి, కాంగ్రెస్ ఎన్నికల ఇన్‌చార్జ్ జీ పరమేశ్వర్ ఆరోపించారు. ఇబ్బందికరమైన ఓటమికి కారణం కూటమి భాగస్వాముల మధ్య సహకారం, సమన్వయం లేకపోవడమేనని విమర్శించారు. కాగా, పలు నియోజకవర్గాల్లో శివసేన (యూబీటీ)కి కాంగ్రెస్ పూర్తిగా మద్దతివ్వలేదని పరమేశ్వర్ తెలిపారు. ఉద్ధవ్ థాక్రే పార్టీ కూడా అదేవిధంగా వ్యవహరించిందని, శరద్‌పవార్ ఎన్సీపీ వర్గం కూడా తమ సహకారం ఇవ్వలేదన్నది స్పష్టంగా కనిపించిందని అన్నారు.

మరోవైపు దేశంలో ఈవీఎంలు ఉన్నంత వరకు కాంగ్రెస్ లేదా మరేదైనా పార్టీ అధికారంలోకి రావడం చాలా కష్టమని పరమేశ్వర్ తెలిపారు. ఈవీఎంలను హ్యాకింగ్ చేయడంలో బీజేపీ వారు నిపుణులని ఆరోపించారు. ఎక్కడ కావాలంటే అక్కడ ఎన్నికల ఫలితాలను వారు తారుమారు చేయగలరని విమర్శించారు.

# అదానీ లంచాలపై పార్లమెంట్‌లో చర్చించాలి

## ◆అఖిలపక్ష సమావేశంలో కాంగ్రెస్ డిమాండ్



న్యూఢిల్లీ: పార్లమెంట్ శీతాకాల సమావేశాలు సోమవారం ప్రారంభం కానున్నాయి. ఈనేపథ్యంలో ఆదివారం అఖిలపక్ష సమావేశం జరిగింది. సమావేశాలు సజావుగా సాగేందుకు సహకరించాలని కేంద్రం విజ్ఞప్తి చేసింది. అయితే అదానీ గ్రూప్ లంచం ఆరోపణలపై చర్చించాలని కాంగ్రెస్ పార్టీ డిమాడ్ చేసింది. శీతాకాల సమావేశాల్లో విపక్షాలు ఈ అంశంపై చర్చకు పట్టుపట్టే అవకాశాలు ఉన్నాయి. ఈక్రమంలో సమావేశాలు స్తంభించే అవకాశం ఉండగా.. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు బీజేపీకి కొత్త ఊరటనిచ్చాయి. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు, రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ నేతృత్వంలో అఖిలపక్ష సమావేశం జరిగింది. కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్, డీఎంకే, శివసేన, బీజేడీ తదితర పార్టీల నేతలు సమావేశానికి హాజరయ్యారు.

శీతాకాల సమావేశాలు ఈనెల 25న ప్రారంభమై డిసెంబర్ 20 వరకు కొనసాగనున్నాయి. వక్ఫ్ సవరణ బిల్లు, మణిపూర్ హింసాకాండపై చర్చకు డిమాండ్ చేసే అవకాశం ఉంది. ఇప్పటికే పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీపై అమెరికా ఆరోపణలపై ప్రతిపక్షాలు కేంద్రంపై విరుచుకుపడుతున్నాయి. గౌతమ్ అదానీ కేసుపై పార్లమెంట్ సంయుక్త కమిటీతో విచారణ జరిపించాలని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. సమావేశానంతరం కాంగ్రెస్ నేత ప్రమోద్ తివారీ మాట్లాడుతూ అదానీ లంచాల కుంభకోణంపై సమావేశంలో చర్చకు అనుమతించాలని తమ పార్టీ ప్రభుత్వాన్ని కోరిందన్నారు.

వక్ఫ్ సవరణ బిల్లుపై చర్చించేందుకు ఏర్పాటైన జేపీసీ శీతాకాల సమావేశాల మొదటి వారం చివరిలో తన నివేదికను సమర్పించే అవకాశం ఉంది. జేపీసీలో చేరిన విపక్ష ఎంపీలు నివేదిక సమర్పించేందుకు మరింత సమయం కావాలని డిమాండ్ చేస్తున్నారు. రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా 26న సంవిధాన్ సదన్ సెంట్రల్ హాల్‌లో నిర్వహించే కార్యక్రమంపై కూడా సమావేశంలో చర్చించారు. ఈ సమావేశాల్లో ప్రభుత్వం పంజాబ్ కోర్టుల సవరణ బిల్లు, మర్చంట్ షిప్పింగ్ బిల్లు, కోస్టల్ షిప్పింగ్ బిల్లు, ఇండియన్ పోర్ట్స్ బిల్లులను ప్రవేశపెట్టే అవకాశం ఉంది. సమావేశం అనంతరం కేంద్రమంత్రి కిరణ్ రిజిజు మాట్లాడుతూ సమావేశానికి 30 రాజకీయ పార్టీలకు చెందిన 42 మంది నేతలు హాజరయ్యారన్నారు. కొన్ని అంశాలపై నేతలు చర్చించాలన్నారు. కానీ, లోక్‌సభ, రాజ్యసభలో మంచి చర్చ జరగాలని కోరుకుంటున్నామన్నారు. ఏ అంశంపైన అయినా చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.




# యువతలో క్రమశిక్షణకు ఎన్‌సీసీ ప్రముఖ పాత్ర

## ◆ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టీకరణ

న్యూఢిల్లీ: యువతలో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, సేవాతత్వాన్ని పెంపొందించడంలో ఎన్‌సీసీ ప్రముఖ పాత్ర వహిస్తుందని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ఆదివారం ప్రసారమైన 116వ 'మన్ కీ బాత్ ఎపిసోడ్‌లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఎన్‌సీసీ డే సందర్భంగా మాట్లాడిన ఆయన.. తాను క్యాడెట్‌గా ఉన్న సమయంలోని అనుభవాలను గుర్తు చేసుకున్నారు. "ఈ రోజు ఎన్‌సీసీ దినోత్సవం. ఇది ఎంతో ప్రత్యేకమైన రోజు. ఎన్‌సీసీ పేరు వినగానే మనందరికీ మన కాలేజీ, అలనాటి జ్ఞాపకాలు గుర్తుకు వస్తుంటాయి. నేను కూడా ఎన్‌సీసీ క్యాడెట్నే. ఆ సమయంలో నేను పొందిన అనుభవం నాకెంతో అమూల్యమైంది. పూర్తి విశ్వాసంతో ఈ మాట మీకు చెబుతున్నాను. యువతలో క్రమశిక్షణ, సేవా గుణాన్ని, నాయకత్వ లక్షణాలను మరింత పెంపొందించడంలో దీని పాత్ర కీలకం" అని ప్రధాని వ్యాఖ్యానించారు.

గయానాలో తన పర్యటన గురించి మోదీ ప్రస్తావించారు. "భారత్‌కు వేల కిలోమీటర్ల దూరంలో ఉన్న గయానాలో ఒక మినీ భారత్ ఉంది. కూలి పనుల కోసం 180 ఏళ్ల క్రితం ఎంతోమంది భారతీయులను అక్కడికి తీసుకెళ్లారు. అయితే.. నేడు విద్య, రాజకీయాలు, సంస్కృతి, వ్యాపారం ఇలా ఎన్నో రంగాల్లో భారత మూలాలున్న వ్యక్తులు తమదైన ముద్ర వేస్తున్నారు. ఆయా రంగాల్లో నాయకత్వం వహిస్తున్నారు. గయానా అధ్యక్షుడు మహమ్మద్ ఇర్ఫాన్ అలీ కూడా భారత్ సంతతి వ్యక్తే. దేశ వారసత్వం పట్ల గర్వపడేలా చేస్తున్నారు" అని కొనియాడారు. "మరోవైపు, స్లోవేకియాలో కూడా భారత్ సంస్కృతి పరిరక్షణకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. మన ఉపనిషత్తులు తొలిసారిగా వారి భాషలోకి అనువాదం జరిగాయి. ఈ ప్రయత్నాలు ప్రపంచవ్యాప్తంగా భారతీయ సంస్కృతి ప్రభావాన్ని ప్రతిబింబిస్తున్నాయని చెప్పడంలో అతిశయోక్తి లేదు. కోట్లాది మంది హృదయాల్లో మన దేశ సంస్కృతి సంప్రదాయాల పట్ల ఉన్న అభిమానం మనందరికీ గర్వకారణం" అని పేర్కొన్నారు.

# న్యాయమూర్తుల నియామకాల్లో మరింత పారదర్శకత తప్పనిసరి

## ◆ సుప్రీంకోర్టు మాజీ సీజేఐ డీవై చంద్రచూడ్ స్పష్టీకరణ



న్యూఢిల్లీ: న్యాయమూర్తుల నియామకాలు మరింత పారదర్శకంగా ఉండాలని సుప్రీంకోర్టు మాజీ సీజేఐ డీవై చంద్రచూడ్ వ్యాఖ్యానించారు. ఎన్డీటీవీ నిర్వహించిన సంవిధాన్ ఏ75 కాంక్లేవ్లో ఆయన మాట్లాడారు. సుప్రీం, హైకోర్టుల్లో జడ్జీల నియామకానికి ఉన్న కొలిజియం వ్యవస్థపై ఉన్న అపోహలను తొలగించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. కార్యనిర్వాహక, న్యాయ వ్యవస్థల మధ్య అధికార పంపిణీ స్పష్టంగా ఉండాలని పేర్కొన్నారు. న్యాయమూర్తుల నియామకం చాలా సూక్ష్మస్థాయిలో.. వివిధ దశల్లో జరుగుతుందని చంద్రచూడ్ వివరించారు. కేవలం సుప్రీంకోర్టు ఏకపక్షంగా నిర్ణయం తీసుకోదన్నారు. కొలిజయంకు ఫెడరల్ వ్యవస్థలో వివిధ దశల్లో బాధ్యతలు అప్పగించారని చంద్రచూడ్ తెలిపారు. ఒక న్యాయమూర్తి నియామక సమయంలో కేవలం ఇంటెలిజెన్స్ నివేదికలపైనే ఆధారపడమని.. ముఖ్యమంత్రులు, గవర్నర్ల అభిప్రాయాలు సేకరించి వాటిని తుది నిర్ణయం కోసం సుప్రీం కోర్టుకు అందజేస్తామన్నారు.

సుప్రీం కోర్టు కూడా న్యాయమూర్తుల నియామకానికి కొన్ని నిబంధనలు ఏర్పాటు చేసిందని చెప్పారు. వివిధ వర్గాలు, ప్రాంతాలకు ప్రాతినిధ్యం, వారి సీనియారిటీ, నిబద్ధత వంటి అంశాలను పరిగణలోకి తీసుకొంటారని తెలిపారు.

కోర్టులు, ప్రభుత్వాల మధ్య అధికార విభజన మరో ప్రత్యేక అంశమని చంద్రచూడ్ వివరించారు. కాలక్రమంలో ఇది మారాల్సి ఉంటుందన్నారు. చాలా పాలసీల అవసరం ఉందన్నారు. ఇటీవల కాలంలో కొన్ని ప్రత్యేక రంగాల్లో నియంత్రాణ సంస్థలే కోర్టు బాధ్యతలను నిర్వహించి వివాదాలను పరిష్కరిస్తున్నాయని మాజీ సీజేఐ అభిప్రాయపడ్డారు. అధికార విభజనపై సంప్రదాయంగా ఉన్న ఆలోచనలకు ఇది పూర్తిగా భిన్నమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో అధికారాల విభజన ప్రాథమిక అంశమని.. అది మన సమాజంలో ఇంకా సజీవంగా ఉందని చంద్రచూడ్ పేర్కొన్నారు.

# పేలిన మందుపాతర.. జవాన్‌కు తీవ్ర గాయాలు

సుక్మా మావోయిస్టులు పాతిపెట్టిన మందుపాతర పేలడంతో ఓ జవాన్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని సుక్మా జిల్లాలో ఈ ఘటన చోటుచేసుకుంది. రాయ్‌గూడెం, తుమల్‌పాడ్ గ్రామాల మధ్య మావోయిస్టులు ప్రెషర్ కుక్కర్‌లో పేలుడు పదార్థాలు నింపి పాతిపెట్టారు. పేలుడులో తీవ్రంగా గాయపడిన జవాన్‌ను భద్రతా బలగాలు ఆస్పత్రికి తరలించాయి.

ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. కాగా ఈ మధ్యకాలంలో ఛత్తీస్‌గఢ్‌లో తరచూ ఎన్‌కౌంటర్‌లు చోటుచేసుకుంటున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌లలో పలువురు మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు. జవాన్‌లలో కూడా కొందరు గాయపడ్డారు.